అయోధ్యకు వెళుతున్నారా..

రామయ్య దర్శన వేళల వివరాలు ఇవిగో!




4లో.


RNI NO :Title-Code :-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పనిచేయుటకు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని

అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.

KKR NEWS

ఎడిటర్ : బిర్రు కరుణాకర్

Cell: 9701249103



సంపుటి - 1 సంచిక - 168 గురువారం 14 మార్చి 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## మహిళల కోసం ‘నారీ న్యాయ్ గ్యారెంటీ’







పేదింటి మహిళకు ప్రతి ఏడాది రూ.1 లక్ష ఆర్థిక సాయం

: మహిళలకు కాంగ్రెస్ 5 గ్యారంటీలు

నగదును ప్రతి ఏటా పేదల ఖాతాల్లోకి బదిలీ చేస్తామని హామీ

కేంద్ర నియామకాల్లో నారీమణులకు 50 శాతం కోటా

వివరాలతో మల్లికార్జున ఖర్గే వీడియో విడుదల

2లో.

## ఏడు శాతం రైతులకు

# రైతుబంధు కట్



- తెలంగాణ సర్కార్ సంచలన నిర్ణయం..
- రైతుబంధులో సీలింగు మొదలు పెట్టిన ప్రభుత్వం
- ఏడు శాతం రైతులకు రైతుబంధును కట్ చేయడానికి నిర్ణయం
- ఈ ఏడు శాతంలో పాడుబడ్డ భూములు(సాగులో లేని భూములు),
- ట్యాక్స్ పేయర్స్, పలువురు పొలిటికల్ లీడర్లకు సంబంధించిన భూములు





**హైదరాబాద్ మార్చి13(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణలో రైతుబంధు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. రైతుబంధులో సీలింగ్ను ప్రభుత్వం మొదలు పెట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఏడు శాతం రైతులకు రైతు బంధును కట్ చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వివరాల ప్రకారం.. తెలంగాణలో రైతుల కోసం అమలవుతున్నతీసుకుంది. రైతుబంధులో సీలింగ్ను మొదలుపెట్టింది. ఇందులో భాగంగా ఏడు శాతం రైతులకు రైతుబంధును కట్ చేయడానికి నిర్ణయించింది. ఈ ఏడు శాతంలో పాడుబడ్డ భూములు (సాగులో లేని భూములు), ట్యాక్స్ పేయర్స్, పలువురు పొలిటికల్ లీడర్లకు సంబంధించిన భూములు ఉన్నాయి. వీరి భూములకు రైతు బంధు కట్ చేసేందుకు కేబినెట్ కూడా ఆమోదం తెలిపినట్టు సమాచారం.

## 72 మందితో బీజేపీ రెండో జాబితా విడుదల



మెదక్ నుంచి రఘునందన్ రావు,

మహబూబాబాద్ నుంచి సీతారాం నాయక్...

మహబూబ్ నగర్ నుంచి డీకే అరుణ, నల్గొండ నుంచి సైదిరెడ్డి పోటీ

పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్, ఆదిలాబాద్ నుంచి నగేశ్ పేర్లు

2లో.

## టీఎస్ నుంచి టీజీ మార్పుకు

# కేంద్రం గ్రీన్ సిగ్నల్

### గెజిట్ నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్ మార్చి13(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అప్పటి ప్రభుత్వం టీఎస్గా నామకరణం చేస్తూ వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగించింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత టీఎస్ పేరును టీజీగాగా మార్చాలని నిర్ణయించడం తెలిసిందే. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లను టీఎస్ నుండి టీజీకి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఇదివరకే నిర్ణయం గత కేబినెట్ భేటీలో తెలంగాణ స్టేట్ బదులుగా తెలంగాణ గవర్నమెంట్ అని మార్చాలని నిర్ణయించారు సీఎం రేవంత్ రెడ్డి. దీంతో టీఎస్ అని ఉన్న వాహనాలు, ఇతర సంస్థల పేర్లు టీజీ అని మారుస్తారా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. ప్రస్తుతం ఉన్న టీఎస్ నెంబర్ ప్లేట్లను మార్చుకోవాల్సిన అవసరం లేదని.. కొత్తగా కొనుగోలు చేసిన వాహనాలకే నెంబర్ ప్లేట్లను ఇలా రిజిస్టర్ చేస్తారని సైతం





ప్రచారం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం కోరినట్లుగానే రాష్ట్ర రిజిస్ట్రేషన్ కోడ్ను టీఎస్ నుంచి టీజీ మార్పు చేస్తూ కేంద్ర రవాణాశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

## ఈసీకి ఎలక్టోరల్ బాండ్స్ వివరాలను సమర్పించిన ఎస్బీఐ





2లో.

ఎలక్టోరల్ బాండ్స్ వివరాల సమర్పణకు అదనపు సమయం కోరిన ఎస్బీఐపై సుప్రీం గుస్సా

సుప్రీం తీర్పు నేపథ్యంలో ఈసీకి బాండ్స్ వివరాలు అందజేసిన ఎస్బీఐ

దశలవారీగా ఈసీ వెబ్సైట్లోకి ఈ వివరాల అప్లోడ్

మార్చి 15 కల్లా సమాచారం ప్రజల ముందుకొచ్చే ఛాన్స్

## ఎన్నికల సభలకు లేని నొప్పి..

## అసెంబ్లీకి రావడానికి

# ఎందుకో..

కేసీఆర్పై కాంగ్రెస్ వ్యంగ్యాస్త్రాలు..!

బీఆర్ఎస్ కదనభేరి సభలో కాంగ్రెస్పై గులాబీ బాస్ విమర్శలు

చట్టసభకు డుమ్మా కొడుతున్న కేసీఆర్ను ఎందుకు గెలిపించాలంటూ కాంగ్రెస్ ధ్వజం

ఈసారి గెలిపిస్తే సభకు రాకుండా సల్లగా జారుకునేటందుకా? అంటూ నిలదీసిన కాంగ్రెస్

దొరికిన కాడికి దోచుకోవడం ఫాంహౌస్లో దాయడం కాంగ్రెస్ పార్టీకి చేతకాదని చురకలు



**హైదరాబాద్ మార్చి13(జర్నలిస్ట్ వార్త):** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్పై టీకాంగ్రెస్ సెటైరికల్ ట్వీట్ చేసింది. అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉంటూ పార్టీ సభలకు మాత్రం హాజరుకావడం పట్ల వ్యంగ్యాస్త్రాలు సంధించింది. మంగళవారం కరీంనగర్లో బీఆర్ఎస్ కదనభేరి సభకు హాజరైన కేసీఆర్.. కాంగ్రెస్పై దుమ్మెత్తిపోశారు. ఈ సభను ఉద్దేశించి బుధవారం టీకాంగ్రెస్ ‘ఎక్స్’ (గతంలో ట్విటర్) ద్వారా ఘాటుగా స్పందించింది. అసెంబ్లీకి రావాలంటే వచ్చే కాలు నొప్పి ఎన్నికల సభకు పోవడానికి లేదా? అంటూ ప్రశ్నించింది. చట్టసభకు రాకుండా ఉంటున్న మిమ్మల్ని ఎందుకు గెలిపించాలి? అంటూ నిలదీసింది. ఈసారి గెలిపిస్తే సభకు రాకుండా సల్లగా జారుకునేటందుకా? అని ప్రశ్నించింది. గతంలో మీది దద్దమ్మ ప్రభుత్వం, చేతగాని పాలన అనే ప్రజలు మిమ్మల్ని ఇంటికి పంపించారని విమర్శలు గుప్పించింది. దొరికిన కాడికి దోచుకోవడం ఫాంహౌస్లో దాయడం కాంగ్రెస్ పార్టీకి చేతకాదని తెలిపింది. కాగా, కేసీఆర్ తుంటి ఎముక మార్పిడి ఆపరేషన్ జరగడంతో అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాలేదు. అయితే, అదే సమయంలో నల్గొండ, కరీంనగర్లో బీఆర్ఎస్ పార్టీ సమావేశాలకు హాజరుకావడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

## నన్ను ఎవరూ కిడ్నాప్ చేయలేదు



హైడ్రామా మధ్య కేసీఆర్ నివాసం వద్ద ప్రత్యక్షమైన ఆరూరి రమేశ్...

తనను ఎవరూ కిడ్నాప్ చేయలేదని స్పష్టీకరణ...

4లో.

# 72 మందితో బీజేపీ రెండో జాబితా విడుదల

**మెదక్ నుంచి రఘునందన్ రావు, మహబూబాబాద్ నుంచి సీతారాం నాయక్...**

**మహబూబ్ నగర్ నుంచి డీకే అరుణ, నల్గొండ నుంచి సైదిరెడ్డి పోటీ**

**పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్, ఆదిలాబాద్ నుంచి నగేశ్ పేర్లు**

**రెండు జాబితాల్లో కలిపి 15 స్థానాలకు అభ్యర్థుల ఖరారు**

**హైదరాబాద్ మార్చి13(జర్నలిస్ట్ వార్త):** రానున్న లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసే 72 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను బీజేపీ బుధవారం విడుదల చేసింది. ఇందులో తెలంగాణ నుంచి ఆరుగురి పేర్లు ఉన్నాయి. మెదక్ నుంచి రఘునందన్ రావు, మహబూబ్ నగర్ నుంచి డీకే అరుణ, మహబూబాబాద్ నుంచి సీతారాం నాయక్, నల్గొండ నుంచి సైదిరెడ్డి, పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్, ఆదిలాబాద్ నుంచి నగేశ్ పేర్లను ప్రకటించింది. మొదటి జాబితాలో 9 లోక్ సభ స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించింది. దీంతో 15 లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లయింది. దీంతో తెలంగాణలోని 17 లోక్ సభ స్థానాలకు గాను మరో రెండు చోట్ల మాత్రమే ప్రకటించాల్సి ఉంది. ఖమ్మం, వరంగల్ లోక్ సభ అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.ఆదిలాబాద్ నుంచి 2019లో బీజేపీ నుంచి సోయం బాపురావు విజయం సాధించారు. గత ఎన్నికల్లో బీజేపీ నుంచి తెలంగాణలో నలుగురు ఎంపీలుగా గెలిచారు. ఇందులో ముగ్గురికి మొదటి జాబితాలోనే టిక్కెట్ దక్కింది. రెండో జాబితాలో ఆదిలాబాద్ నుంచి మరొకరికి టిక్కెట్ ఇచ్చారు. ఈ రోజు విడుదల చేసిన 72 అభ్యర్థుల్లో దాద్రా నగర్ హవేలీ నుంచి 1, తెలంగాణ నుంచి 6, ఢిల్లీ నుంచి 2, గుజరాత్ నుంచి 7, హర్యానా నుంచి 6, హిమాచల్ ప్రదేశ్ నుంచి 2, కర్ణాటక నుంచి 20, మధ్యప్రదేశ్ నుంచి 5, మహారాష్ట్ర నుంచి 20, త్రిపుర నుంచి 1, ఉత్తరాఖండ్ నుంచి 2 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు.

# ఈసీకి ఎలక్టోరల్ బాండ్స్ వివరాలను సమర్పించిన ఎస్‌బీఐ

**హైదరాబాద్ మార్చి13(జర్నలిస్ట్ వార్త):** ఎన్నికల బాండ్ల వివరాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మంగళవారం సమర్పించినట్టు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ఏ పార్టీ కోసం ఎవరెవరూ ఈ బాండ్స్ కొన్నదీ ఎస్బీఐ ఈసీకి నివేదించినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే, ఈ సమాచారమంతా రా డేటాగా ఉన్నట్టు తెలుస్తోంది. దీన్ని మరింత సరళీకరించాలని విశ్వసనీయ వర్గాలు వ్యాఖ్యానించాయి. ఈ వివరాలను దశలవారీగా ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసి, మార్చి 15 కల్లా సమాచారం మొత్తాన్ని ప్రజలకు అందుబాటులో తెచ్చేందుకు ఈసీ ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. దేశ సర్వోన్నత న్యాయస్థానం ఇటీవల ఎన్నికల బాండ్లకు చట్టబద్ధత లేదని తీర్పు వెలువరించింది. ఇప్పటివరకూ జారీ అయిన బాండ్ల వివరాలను వెల్లడించాలని ఎస్‌బీఐని ఆదేశించింది. ఇందుకు మరికొంత సమయం కావాలంటూ పిటిషన్ దాఖలు చేసిన ఎస్బీఐపై సుప్రీం మండిపడింది. కావాలనే తమ ఆదేశాలను అమలు చేయట్లేదని భావించాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది కోర్టు ధిక్కరణగా భావించాల్సి వస్తుందని హెచ్చరించిన న్యాయస్థానం.. మార్చి 12 లోపు ఆ వివరాలను ఈసీకి సమర్పించాలని ఆదేశించింది. గత్యంతరం లేక ఎస్బీఐ సుప్రీం ఆదేశాలకు తలొగ్గింది.రాజకీయ పార్టీలు పారదర్శకంగా నిధులు సేకరించేందుకు 2018లో ఎన్నికల బాండ్ల పథకం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ బాండ్లను ఎస్బీఐ జారీ చేస్తుంది. నాటి నుంచి ఇప్పటివరకూ ఎస్బీఐ మొత్తం రూ.16,518 కోట్ల విలువైన ఎన్నికల బాండ్లను 30 విడతల్లో జారీ చేసింది. అయితే, బాండ్లు ఎవరు కొన్నదీ, ఏ పార్టీ కోసం కొన్నదీ మొదలైన వివరాలు గోప్యంగా ఉంచుతారు. ఇది ప్రజల సమాచార హక్కుకు భంగమని వ్యాఖ్యానించిన సుప్రీం కోర్టు ఎన్నికల బాండ్ల పథకాన్ని ఇటీవల రద్దు చేసింది.

# పదో తరగతి పరీక్షలను కఠిన ఆంక్షలతో నిర్వహించాలి

## : సీఎం రేవంత్



**హైదరాబాద్ మార్చి13(జర్నలిస్ట్ వార్త):** పదో తరగతి పరీక్షలను కఠిన ఆంక్షలతో నిర్వహిం చాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.గత ఏడాది జరిగిన పలు ఘటనల నేపథ్యంలో ఈసారి పక్కాగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో పరీక్ష కేంద్రాల వద్ద నో సెల్ ఫోన్ జోన్లను ఏర్పాటు చేయనున్నారు.పరీక్ష పూర్తయ్యేంత వరకు అవసరమైతే జామర్లు ఏర్పాటు చేసి, ఫోన్ సిగ్నల్స్ ఆఫ్ చేయించే ఆలోచనలో అధికారులు ఉన్నారు. ఇన్విజిలేటర్లు,స్క్వాడ్,సిబ్బంది,విద్యార్థులు ఎవరికీ ఫోన్లు అందుబా టులో లేకుండా చూడను న్నారు.పరీక్ష కేంద్రం నుంచి ప్రశ్నా పత్రాలు బయటకు వెళ్లకుం డా,మాస్ కాపీయింగ్ జర గకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోనున్నారు.ఈ నెల 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పదో తర గతి పరీక్షలు జరగను న్నాయి.ద

# వరంగల్ , చేవెళ్ల అభ్యర్థుల ను ప్రకటించిన కెసిఆర్

**హైదరాబాద్ మార్చి13(జర్నలిస్ట్ వార్త):** వచ్చే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మరో ఇద్దరు అభ్యర్థులను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఖరారు చేశారు. వరంగల్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్యను, చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్లను ప్రకటించారు.బీఆర్ఎస్ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులతో చర్చించి వారి అభిప్రాయాలకు అనుగుణంగా కేసీఆర్ అభ్యర్థులను ఎంపిక చేశారు..కాగా తొలి జాబితాలో బీఆర్ఎస్ పార్టీ నలుగురు అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ, బీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వర్‌రావు, మహబూబాబాద్ (ఎస్టీ రిజర్వ్) స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత, కరీంనగర్ నుంచి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి (ఎస్సీ రిజర్వ్) స్థానం నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఇప్పటికే ఖరారుచేశారు.

# ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు

**రెడ్ల కుంట ఎత్తిపోతల పథకం, ఉత్తమ్ పద్మావతి ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ పనులకు రూ. 53 కోట్ల 58 లక్షలు మంజూరు.**

**సాగులోకి 25 వేల ఎకరాలు. రెండు నియోజక వర్గాల్లో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్స్ మంజూకి హామీ**

## ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క.






సూర్యాపేట **మార్చి13(జర్నలిస్ట్ వార్త):** పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆదిశగా ఆర్థిక వనరులు సమకూరుస్తూ దృఢసంకల్పంతో పనిచేస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు. బుధవారం కోదాడ నియోజక వర్గంలో ని రెడ్ల కుంట గ్రామంలో రూ. 47 కోట్ల 64 లక్షలతో చేపట్టనున్న నూతనంగా రెడ్ల కుంట ఎత్తిపోతల పథకం అలాగే రూ.5. కోట్ల 30 లక్షలతో ఉత్తమ్ పద్మావతి ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ పనుల శిలాపలకాలకు రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు నలమాద ఉత్తమ్ పద్మావతి లతో కలసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో చేపట్టిన లిఫ్ట్ లు గత ప్రభుత్వం పట్టించక పోవడంతో సాగునీరు అందక రైతాంగం అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఈ ప్రాంతంలో చేపట్టే రెండు లిఫ్ట్ ల ద్వారా 25 వేల ఎకరాలు సాగు నీరు అందుతుందని వివరించారు. గత పాలకులు కమీషన్ల పై ఎక్కువ దృష్టి పెట్టడంతో రాష్ట్రంలో అభివృద్ధి సజావుగా సాగలేదని నష్టం ఎంతో జరిగిందని స్పష్టం చేశారు. హుజూర్ నగర్, కోదాడ నియోజక వర్గాల్లో స్థల పరిశీలన జరిగిన తదుపరి పేద పిల్లల నాణ్యమైన విద్యానందించే దిశగా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్స్ నిర్మిస్తామని అన్నారు. అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందిస్తామని అలాగే ఇందిరమ్మ అభయ హస్తం ద్వారా అందించే ఆరు గ్యారెంటీలు ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడకూడా విద్యుత్ కొరతలు లేవని నాణ్యమైన 24 గంటల విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. పేదలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా, రూ. 500 లకే గ్యాస్ సిలెండర్ , మహాలక్ష్మి ద్వారా బస్సులలో ఉచిత ప్రయాణం అందిస్తున్నామని అలాగే మహిళలకు వడ్డీ లేని రుణాలు కింద రూ. 1500 కోట్లు నిధులు విడుదల చేయడం జరిగిందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మాణానికి రూ.5 లక్షలు అందచేయడం జరుగుతుందని ఈ పథకం భద్రాద్రి రాముడు సన్నిధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించడం జరిగిందని ఇకపై ప్రతి నియోజక వర్గంలో పేదలకు 3500 ఇండ్లను అందిస్తామని పేర్కొన్నారు. గత పాలకులు రాష్ట్రంలో అభివృద్ధి పేరుతో 6 లక్షల 71 వేల కోట్లు అప్పులు చేసినారని పేర్కొన్నారు.రాష్ట్ర నీటి పారుదల , పౌర సరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ నూరు శాతం పనిచేసే విదంగా అన్ని లిఫ్ట్ లకు నిధులు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రెండు లిఫ్ట్ లకు రూ. 53 కోట్ల 58 లక్షలు మంజూరు చేయడం జరిగిందని దాదాపు 25 వేల ఎకరాలు సాగునీరు అందుతుందని అన్నారు. కోదాడలో 100 పడకల ఆసుపత్రికి శ్రీకారం చుట్టమని త్వరలో రాష్ట్రంలో అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు అందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, సి.ఈ. రమేష్ బాబు, ఈ.ఈ ప్రేమ్చంద్, మాజీ శాసన సభ్యులు వి. చందర్ రావ్, ఆర్.డి.ఓ సూర్యనారాయణ, వివిధ శాఖల అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల కోసం 'నారీ న్యాయ్ గ్యారెంటీ'

**హైదరాబాద్ మార్చి13(జర్నలిస్ట్ వార్త):** పార్లమెంట్ ఎన్నికలు సమీపించడంతో... దేశవ్యాప్తంగా మహిళా ఓటర్లను ఆకట్టుకునే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 'నారీ న్యాయ్ గ్యారెంటీ'ని ప్రకటించింది. ఇందులో భాగంగా బుధవారం మహిళలకు ప్రత్యేకంగా ఐదు గ్యారెంటీలను ప్రకటించింది. పేద కుటుంబాల్లోని మహిళలకు ఏడాదికి రూ.1 లక్ష ఆర్థిక సాయం అందిస్తామని ఆ గ్యారెంటీలో తెలిపింది. ఈ నగదును ప్రతి ఏటా పేదల ఖాతాల్లోకి బదిలీ చేస్తామని వెల్లడించింది. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో కొత్తగా చేపట్టే నియామకాల్లో నారీమణులకు 50 శాతం కోటా ఇవ్వనున్నట్లు తెలిపింది. 'మహాలక్ష్మి', 'ఆది ఆబది-పూరా హక్', 'శక్తి కా సమ్మాన్', 'అధికార్ మైత్రి', 'సావిత్రీబాయి పూలే హాస్టల్' అనే ఐదు కీలక వాగ్దాలను మహిళల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. మహాలక్ష్మి పథకం కింద పేద మహిళలకు రూ.1 లక్ష నగదు బదిలీ... ఆది అబది-పూరా హక్ కింద కేంద్ర ప్రభుత్వంలో చేపట్టే నియామకాల్లో 50 శాతం మహిళలకు ఇవ్వడం... శక్తి కా సమ్మాన్ పథకం కింద ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకంలో విధులు నిర్వర్తించే మహిళలకు నెలవారీ జీతంలో కేంద్రం ఇచ్చే వాటా రెట్టింపు... అధికార్ మైత్రీ పథకంలో న్యాయపరమైన హక్కుల విషయంలో మహిళలను విద్యావంతులను చేసి వారికి సాధికారత కల్పించేందుకు వీలుగా ప్రతి పంచాయతీలో ఒక అధికార్ మైత్రి నియామకం... సావిత్రీబాయి పూలే హాస్టల్స్ పథకంలో భాగంగా ఉద్యోగం చేసే మహిళలకు రెట్టింపు హాస్టల్స్, ప్రతి జిల్లాలో కనీసం ఒక హాస్టల్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది.ఇందుకు సంబంధించి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఓ వీడియోను పోస్ట్ చేశారు. కొత్త రిక్రూట్‌మెంట్ ప్రకారం నియామకాల్లో సగం హక్కు మహిళలకు ఉంటుందని పేర్కొన్నారు. నారీ న్యాయ్ పేరుతో ఖర్గే ఈ హామీలను ప్రకటించారు. మరోవైపు భారత్ జోడో న్యాయ్ యాత్రలో ఉన్న రాహుల్ గాంధీ ఈ గ్యారెంటీలకు సంబంధించి వివరాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

# నకిలీ పేమెంట్ స్క్రీన్‌షాట్లతో తస్మాత్ జాగ్రత్త

## - ఫోన్ పే




**హైదరాబాద్ మార్చి13(జర్నలిస్ట్ వార్త):** : నకిలీ స్క్రీన్‌షాట్ మోసాలు వ్యాపారులకు పెద్ద తలనొప్పిగా మారాయి. ముఖ్యంగా ఫుడ్ స్ట్రీట్‌లో బిజీగా ఉండే మర్చంట్ లేదా పెద్ద సంఖ్యలో జనాలు తరలివచ్చే ప్రముఖ బహిరంగ మార్కెట్లలో ఉన్న వ్యాపారులు ఈ నకిలీ స్క్రీన్‌షాట్లతో పెద్ద సమస్యను ఎదుర్కొంటున్నారు. అటువంటి సందర్భాలలో పేమెంట్ అయిందని నిర్ధారించడం చాలా కష్టమవుతుంది. అమాయకులను బలిపశువులను చేయడానికి ప్లాన్ గీసే మోసగాళ్లకు ఇది సరైన అవకాశంగా మారుతోంది. ఒక మోసగాడు పేమెంట్ ప్రాసెస్ అయిందని, అలానే బాధిత మర్చంట్ అకౌంట్‌లో నగదు మొత్తం జమ అయిందని చూపేందుకు పేమెంట్ నిర్ధారణ నకిలీ స్క్రీన్‌షాట్‌ను సృష్టించడాన్నే నకిలీ స్క్రీన్‌షాట్ మోసం అంటారు.

దీన్ని ఎదుర్కోవడానికి అవగాహన పెంచుకోవడమే మన ముందున్న మార్గం, అలానే బాధితులుగా మారకుండా అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలి. ఆఫ్‌లైన్ మర్చంట్లను తప్పుదారి పట్టించడం వంటివి చేస్తుంటారు. అలాగే ఆన్‌లైన్ వ్యాపార సంస్థలను మోసం చేయడం, ఆన్‌లైన్‌లో డబ్బు పంపించి, నగదు ఇవ్వమని కోరడం, పొరపాటున డబ్బును పంపించామని అబద్ధం చెప్పడం చేస్తుంటారు.ఆఫ్‌లైన్ మర్చంట్లను తప్పుదారి పట్టించడం%ొా% మర్చంట్ బిజీగా ఉండటం లేదా తరచుగా పరధ్యానంలో ఉండటం వల్ల పేమెంట్ నిర్ధారణను చెక్ చేయడానికి వారికి తగిన సమయం దొరకకపోవచ్చు. ఈ ప్రతికూల పరిస్థితిని మోసగాళు ఉపయోగించుకుని మర్చంట్ నుండి ఉత్పత్తులు లేదా సేవలను పొందినప్పుడు నకిలీ స్క్రీన్‌షాట్‌ను చూపిస్తారు. కొన్ని ఇతర సందర్భాల్లో, అంటే ఇన్‌స్టాగ్రాం వేదికగా బిజినెస్ చేసే మర్చెంట్లు ప్రతి ఆర్డర్‌నూ కస్టమర్ బేస్‌ను క్రియేట్ చేసే అవకాశంగా చూస్తారు, అలానే మంచి కస్టమర్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఇవ్వాలనుకుంటారు.

ఈ క్రమంలో కస్టమర్ పేమెంట్ చేశానని చెబుతూ స్క్రీన్‌షాట్‌ను పంపించేటప్పుడు, తమకు పేమెంట్ నోటిఫికేషన్ రాకపోయినప్పటికీ ఆ నకిలీ స్క్రీన్‌షాట్‌ను నమ్మవలసి వస్తుంది. పేమెంట్ ఎలానూ తర్వాత వచ్చేస్తుందనే నమ్మకంతో ఉత్పత్తి లేదా సేవను అందిస్తారు. అయితే తాము మోసగాళ్ల చేతిలో మోసపోయామని బాధిత మర్చెంట్‌కు చాలా కాలం తర్వాత తెలుస్తుంది. మోసగాళ్లు బాధితుడికి పొరపాటున డబ్బు పంపామని అబద్ధం చెబుతూ వాట్సప్‌లో నకిలీ స్క్రీన్‌షాట్ పంపుతారు, అక్కడితో ఆగకుండా పదేపదే కాల్ చేస్తూ ఆ డబ్బు తిరిగి పంపించమని అడుగుతారు. ఒకవేళ పంపకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బెదిరించి, బాధితుడు డబ్బును పంపించేలా ఒత్తిడి తీసుకొస్తారు.

మీరు నకిలీ స్క్రీన్‌షాట్ స్కామ్‌కు గురైనట్లయితే.. ఒకవేళ మీరు ఫోన్ పేలో మోసగాడి చేతిలో స్కామ్‌కు గురైనట్లయితే, వెంటనే ఫోన్ పే యాప్‌లో లేదా కస్టమర్ కేర్ నంబర్‌కు కాల్ చేసి లేదా ఫోన్ పే సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో ఆ స్కామ్ గురించి తెలపవచ్చు. చివరగా, మీకు దగ్గరలో ఉన్న సైబర్ క్రైమ్ సెల్‌లో ఆ మోసం గురించి ఫిర్యాదు చేయవచ్చు. లేదా 1930కు కాల్ చేసి సైబర్ క్రైమ్ సెల్ హెల్ప్‌లైన్‌తో మాట్లాడి ఫిర్యాదు చేయవచ్చు.

# ఏసిబి అధికారుల ఆకస్మిక దాడులు



జమ్మికుంట, మార్చి13(జర్నలిస్ట్ వార్త): జమ్మికుంట తహశీల్దార్ ఇంట్లో బుధవారం ఏసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడగట్టారన్న ఆరోపణల నేపథ్యంలో భాగంగా జమ్మికుంట మండలం తహశీల్దార్ గా పనిచేస్తున్న అధికారి రజిని ఇంట్లో ఉదయం నుండి ఏసిబి దాడులు చేపట్టారు. గతంలో ధర్మసాగర్ తహశీల్దార్ గా వారు పని చేశారు. గతంలో వారిపై చాలా సందర్భాల్లో అవినీతి ఆరోపణలు ఉన్నట్లు సమాచారం. తహశీల్దార్ ఇంట్లో ఏసిబి అధికారుల దాడులు మరికొంత మంది తహశీల్దార్ లకు గుబులు పుట్టిస్తోంది.

# అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత

## - లారీలోడు అదుపులోకి తీసుకున్న పోలీసులు



**వరంగల్, మార్చి13(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా సంగెం మండలం పల్లారుగూడ గ్రామ శివారులో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం రవాణా బుధవారం సంగెం పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం మహాలక్ష్మి రైస్ మిల్ నుంచి అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు అప్రమత్తమైనారు. బియ్యం తరలిస్తున్న లోడు లారీని అడ్డుకున్న పోలీసులు అదుపులోకి తీసుకుని, సివిల్ సప్లై అధికారులకు అప్పగించారు. ఇట్టి విషయమై కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఇలా ప్రతి రైస్ మిల్లుల వద్ద ఇదే తంతు కొనసాగుతుందనే ఆరోపణలు ఉన్నాయి. సివిల్ సప్లై జిల్లా యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల ఇలాంటి అక్రమ రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోయిందని వాదన వినిపిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత సివిల్ సప్లై అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా, రైస్ మిల్లుల వద్ద తనిఖీలు నిర్వహించాలి, అక్రమ బియ్యం దందా పునరావృతం కాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

## - హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**హనుమకొండ, మార్చి13(జర్నలిస్ట్ వార్త):** మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మత్తు పదార్థాల నియంత్రణపై పోలీస్, ఎక్సైజ్, టీఎస్ న్యాబ్, రైల్వే, జిఆర్పి, విద్యాశాఖ, ఇతర శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలల్లో మత్తు పదార్థాల నియంత్రణ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాల నిర్వహణతో సమాజంలో మార్పును తీసుకురావచ్చునని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి మహమ్మద్ అబ్దుల్ భారీ మాట్లాడుతూ ప్రతినెల రెండో బుధవారం నార్కోటిక్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని డయల్ 100, సమీప పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల్లో మత్తు పదార్థాల నియంత్రణకు చేపడుతున్న చర్యల విధానాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదయ్యాయనే వివరాలను పోలీసు, ఎక్సైజ్, టిఎస్ న్యాబ్, రైల్వే, జిఆర్పి పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డిఈవో డాక్టర్ అబ్దుల్ హై, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అగ్రికల్చర్ జెడి రవీందర్ సింగ్, యూనివర్సిటీ లా కళాశాల ప్రొఫెసర్ శ్రీనివాస్, రైల్వే, జిఆర్పి, టీఎస్ న్యాబ్ అధికారులు, ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల చూపు కాంగ్రెస్ వైపు

## - ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్ పార్టీలోకి జంప్ చేసే అవకాశం



రాయపర్తి, మార్చి13(జర్నలిస్ట్ వార్త): బిఆర్ఎస్ మాజీ సర్పంచులు కొద్ది రోజుల్లో కాంగ్రెస్ పార్టీలోకి జంపు చేసే అవకాశం కనిపిస్తోంది. గత ప్రభుత్వం పాలనలో 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్నప్పటికీ సరైన గుర్తింపు లభించలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేరుగాంచిన నేతలంతా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సంగతి తెలిసిందే. ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయంగా ఆలోచించకపోతే తమ ఉనికిని కోల్పోతామేమో అన్న సందేహం కలిగి పార్టీ మారే యోచనలో మండల పరిధిలోని సర్పంచులు ఉన్నట్లు తెలుస్తోంది. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసిన సర్పంచులకు గత ప్రభుత్వంలో మూడు సంవత్సరాలుగా చేసిన పనులకు బిల్లులు రాలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అభివృద్ధి పనులు చేపట్టి ఖర్చుల నిమిత్తం తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేని స్థితిలో మాజీ సర్పంచులు ఉన్నారు. ఇదే అదునుగా భావించిన వారంతా బీఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

# పార్టీలు మారే స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించింది

## - అరూరిని బలవంతంగా లాక్కెళ్లడం అమానుషం - ఎమ్మార్పీఎస్ నాయకులు బిర్రు మహేందర్ మాదిగ

**వర్ధన్నపేట, మార్చి13(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఆర్పిఎస్, ఎంఎస్పి మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఏ పార్టీలోకైనా చేరతారని అన్నారు. ఆ స్వేచ్ఛ భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. స్వేచ్ఛ హక్కు ప్రకారం ఎవరికైనా ఏ పార్టీలోనైనా చేరే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఆరూరి రమేష్ బిజెపి పార్టీలో చేరుతారని ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడుతుండగా బిఆర్ఎస్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అరూరి పెట్టిన ప్రెస్ మీట్ అడ్డుకోవడం అమానుషం అన్నారు. అరూరిని మాజీ మంత్రి బలవంతంగా తమసొంత వాహనంలో ఎక్కించుకొని పోవడం అంటే ఒక దళితుల స్వేచ్ఛని హరించడమేనని మండిపడ్డారు. ఏ పార్టీలోకి చేరిన తమమాట వినాల్సిందే



అనుకోవడం నియంతృత ఆలోచనకు నిదర్శనం అన్నారు. అరూరి రమేష్ సొంత నిర్ణయాలు తీసుకోవద్దని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అహంకారమైన ఆలోచనతో ఆరూరి ప్రెస్ మీట్ అడ్డుకున్నారని తెలిపారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి టిడిపి పార్టీలో చేరి ఎమ్మెల్యే, ఎంపీలుగా గెలిచి టిఆర్ఎస్ పార్టీలో చేరారని గుర్తు చేశారు. టిఆర్ఎస్ పార్టీలో కూడా మంత్రి పదవులు అనుభవించడం జరిగిందన్నారు. కానీ ఏ ఒక్కరు మిమ్మల్ని అడ్డగించిన సందర్భం లేదన్నారు. మీ అనుచరుడైన డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు టిడిపి నుంచి టిఆర్ఎస్ కు పోయి టిఆర్ఎస్ నుండి మొన్నటికి మొన్న కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న సంగతి జ్ఞాపకం చేసుకోవాలన్నారు. అదే డిసిసిబి చైర్మన్ ప్రెస్ మీట్ పెడితే ఆయనను అడ్డుకోవడం, బలవంతంగా తీసుకుపోవడం జరగలేదన్నారు. ఎందుకంటే మీరంతా అగ్రవర్ణాలకు చెందినవారు కావడం వల్ల మీకొన్యాయం, మాకొన్యాయమా..? అంటూ ప్రశ్నించారు. కేవలం అరూరి రమేష్ దళితుడు కావడంతో చులకనగా భావించి, అరూరి రమేష్ పై దాడి చేయించి, అక్రమంగా తీసుకపోయారని విమర్శించారు. ఇదంతా అగ్రవర్ణాల అహంకార దొర తనానికి నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా బేషరతుగా అరూరి రమేష్ ని విడుదల చేసి, తమ నిజాయితీ చాటుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లాల వారీగా ఉద్యమాలు తీవ్ర రూపం దాల్చి, మిమ్మల్ని తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మాసాని గోపాల్ మాదిగ, గోలి సుధాకర్ మాదిగ, జిల్లా ధర్మయ్య మాదిగ, బీర్ల బిక్షపతి మాదిగ, జేరుపోతుల సుధాకర్ మాదిగ, తుమ్మల కుమార్ మాదిగ, కొండేటి కుమార్ మాదిగ, ఎల్లయ్య మాదిగ, మైసయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ విద్యార్థి చదువుని కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలి

## -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్, మార్చి13(జర్నలిస్ట్ వార్త): ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో చదువుకోవాలని బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. హాసన్ పర్తి మండలంలోని 10వ తరగతి విద్యార్థులకు పోలీసులు పరీక్ష ప్యాడ్లు, పరీక్షకు అవసరమైన సామాగ్రిని పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. హాసన్ పర్తి ప్రభుత్వ పాఠశాలలో పోలీసులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో చదువుతూ, 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్న సుమారు 5 వందల మంది విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష పరికరాలను అందజేయడం సంతోషంగా ఉందన్నారు. పరీక్షలు అనగానే విద్యార్థులు కంగారు పడవద్దని అన్నారు. పరీక్షల్లో ఉన్నత మార్కులు సాధించాలంటే ప్రణాళిక బద్ధంగా చదవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు గుర్తు పెట్టుకోవాల్సిన విషయం ఒక్కటే చదువుని కష్టంగా కాకుండా ఇష్టంగా చదివితే పరీక్షల్లో రాణిస్తారని చెప్పారు. పాఠశాల చదువులు ఈ పరీక్షలతో పూర్తి అవుతుందన్నారు. ఇకపై తమ బంగారు భవిష్యత్తు కోసం



ఉన్నత చదువులు చదవాల్సి వుంటుంది. ఉన్నత చదువుల సమయంలో విద్యార్థులు తప్పుడు మార్గాలు ఎంచుకోవద్దని సూచన చేశారు. క్రమశిక్షణతో చదువును అలవర్చుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి సాధించాలనుకున్న లక్ష్యాలను ముందుగా నిర్దేశించుకావాలని అన్నారు. లక్ష్యాలను సాధించేంతవరకు మరింత కష్ట పడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాజీపేట్ ఏసీపీ తిరుమల్, హసన్ పర్తి ఇన్స్పెక్టర్ సురేష్, మండల విద్యాధికారితో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో మాదిగల ప్రాతినిధ్యం తగ్గిపోయింది

## - మాదిగల పట్ల బీఆర్ఎస్ పార్టీకి చిత్తశుద్ధి లేదు - రెండు అవకాశాలు కడియం కుటుంబానికేనా..?

## - నాయకులు మిద్దెపాక రవీందర్

వర్ధన్నపేట, మార్చి13(జర్నలిస్ట్ వార్త): వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గం ఓట్లను బీఆర్ఎస్ పార్టీ చేజార్చుకుందని బుధవారంమాదిగల ఐక్య సంక్షేమ సంఘం(మాస్)వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఇప్పటికే అసెంబ్లీలో మాదిగల ప్రాతినిధ్యం లేకుండా పోయిందన్నారు. ప్రస్తుత వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కడియం కావ్యకు బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం పేరును ప్రకటించడంతో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ మాదిగ సామాజిక వర్గానికి మొండి చేయి చూపించిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్యను తప్పించారు. కడియం శ్రీహరి ఉప కులానికి చెందిన వారికి టికెట్ కేటాయించారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మాదిగ సామాజిక వర్గానికి తీరని అన్యాయానికి పోనుకుందన్నారు. అందుకు నిదర్శనంగా ప్రస్తుత ఎంపీ ఎన్నికల్లో ఎంతో మంది మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, ఉద్యమకారులు ఉండగా మళ్ళీ కడియం కవ్యకు ఎంపీ టికెట్ కేటాయించడం మాదిగల పట్ల బీఆర్ఎస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని రుజువైందన్నారు. బీఆర్ఎస్ పార్టీకీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన సహకారం ఇకపై ఉండబోదన్నారు. రెండు అవకాశాలు ఉపకులమైన కడియం కుటుంబానికి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఇలాంటి పరిస్థితుల్లో నియోజక వర్గంలోని మాదిగలంతా ఐక్యం కావాలన్నారు. పార్టీలకు అతీతంగా ఏ పార్టీకి చెందిన వారైనా సరే మాదిగ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులనే గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేవలం మాదిగ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులను పార్లమెంటుకు పంపించే విధంగా మాదిగలంతా ఐక్యం కావాలని మిద్దెపాక రవీందర్ పిలుపునిచ్చారు.



# నన్ను ఎవరూ కిడ్నాప్ చేయలేదు

## హైడ్రామా మధ్య కేసీఆర్ నివాసం వద్ద ప్రత్యక్షమైన ఆరూరి రమేశ్...

## తనను ఎవరూ కిడ్నాప్ చేయలేదని స్పష్టీకరణ...

- -ఆరూరి రమేశ్ బీజేపీలో చేరుతారని ప్రచారం
- -ప్రెస్ మీట్ పెట్టి బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తారని గుప్పుమన్న వార్తలు
- -ప్రెస్ మీట్ నుంచి ఆయనను తీసుకెళ్లిన బీఆర్ఎస్ నాయకులు
- -హైదరాబాద్‌లో కేసీఆర్ నివాసం వద్ద ప్రత్యక్షమైన ఆరూరి రమేశ్
- -తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానంటూ స్పష్టీకరణ



వరంగల్, మార్చి13(జర్నలిస్ట్ వార్త): మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ వ్యవహారంలో హైడ్రామా నడిచింది. హన్మకొండలో ఆయన మీడియా సమావేశం నిర్వహించి పార్టీకి రాజీనామా చేస్తారనే ప్రచారం సాగింది. ఈ నేపథ్యంలో ఆయన మీడియా సమావేశాన్ని పలువురు బీఆర్ఎస్ నాయకులు అడ్డుకొని... ఆయనను తీసుకెళ్లి... బుజ్జగించినట్లుగా వార్తలు వచ్చాయి. పార్టీకి రాజీనామా చేయవద్దని బీఆర్ఎస్ ముఖ్యనేత హరీశ్ రావు సహా పలువురు కోరినట్లుగా తెలుస్తోంది. రెండు రోజులుగా ఆరూరి రమేశ్ విషయంలో హైడ్రామా కొనసాగింది. చివరకు బుధవారం హైదరాబాద్‌లోని నందినగర్‌లో గల కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు.పార్టీకి చెందిన పలువురు నాయకులు ఆయనను వరంగల్ నుంచి కేసీఆర్ నివాసానికి తీసుకు వచ్చారు. చర్చల కోసం కేసీఆర్ ఆయనను పిలిపించినట్లుగా చెబుతున్నారు. ఆరూరి రమేశ్ పార్టీ మారకుండా స్వయంగా కేసీఆర్ బుజ్జగించే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

రమేశ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరుతారనే ప్రచారం జోరుగా సాగింది. ఈ రోజు కేసీఆర్ నివాసం వద్ద ప్రత్యక్షమైన ఆరూరి రమేశ్ మాట్లాడుతూ... పార్టీకి చెందిన నేతలతో కలిసి తాను హైదరాబాద్ వచ్చానని స్పష్టం చేశారు. తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని వెల్లడించారు. తాను నిన్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను కలిశానని చెబుతున్నారని... కానీ అందులో వాస్తవం లేదన్నారు.

**బీజేపీ నేత సీతారామ్ నాయక్ ఏమన్నారంటే...**

ఆరూరి రమేశ్ నిన్న అమిత్ షాను కలిశారని... బీజేపీలో చేరేందుకు కూడా ఆయన సిద్ధమయ్యారని తెలిపారు. ఈ రోజు ప్రెస్ మీట్ పెట్టి ప్రకటన చేస్తానని చెప్పారని... ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు వచ్చి ఆయనను అడ్డుకున్నారని వెల్లడించారు. బీఆర్ఎస్ నేతలు... రమేశ్ రాజకీయ జీవితాన్ని నాశనం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రమేశ్ తన ఇష్టపూర్తిగా బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. తనకు బీఆర్ఎస్ చేసిన అన్యాయంపై 151 పుస్తకాలు రాయవచ్చునన్నారు. గతంలో దళితులకు బీఆర్ఎస్ ఏం చేసిందో చెప్పాలన్నారు. ఇదివరకు ఎప్పుడైనా ఆరూరికి ఎర్రబెల్లి దయాకరరావు మద్దతుగా నిలిచారా? అని ప్రశ్నించారు

# అందుకే అసెంబ్లీ ఫలితాల రోజే కేసీఆర్ నడుము విరగ్గొట్టి దేవుడు శిక్షించాడు : కోమటిరెడ్డి వెంకటరెడ్డి



హైదరాబాద్ మార్చి13(జర్నలిస్ట్ వార్త): కేసీఆర్ అధికారంలోకి వచ్చాక దళిత ముఖ్యమంత్రి అన్న మొదటి హామీనే అమలు చేయలేదని విమర్శ హైదరాబాద్‌లో టానిక్ షాపులు, ఢిల్లీలో మందు షాపులు, కాళేశ్వరం పేరుతో దోపిడీ చేసి దక్షిణ తెలంగాణను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాశనం చేశారని... అందుకే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజునే ఆయన నడుము విరగ్గొట్టి దేవుడు శిక్ష వేశారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... డబ్బుల ఆశతో కేసీఆర్ అల్లుడు, కొడుకులు అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నామన్నారు. గ్రామాల్లోకి వెళితే నీళ్ల సమస్యలతో కళ్ళలో నీళ్లు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డిండి, ఎస్ఎల్‌బీసీ పూర్తి చేయాల్సిందన్నారు. రోజుకు నలుగురు పార్టీ మారుతుంటే బీఆర్ఎస్ ఎక్కడ ఉంటుంది? అని ప్రశ్నించారు. కేసీఆర్ దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానన్న మొదటి హామీనే అమలు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ మొదటి అయిదేళ్లలో మహిళా మంత్రి లేని రాష్ట్రం కాబట్టే వారి ఉసురు తగిలి కరవు వచ్చిందన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. బీఆర్ఎస్ చచ్చిన పాములాంటిదని... ఎంపీ ఎన్నికల్లో ఈసారి ఒక్క సీటూ రాదని జోస్యం చెప్పారు.

# అయోధ్యకు వెళుతున్నారా..

## రామయ్య దర్శన వేళల వివరాలు ఇవిగో!

**రోజుకు లక్ష మంది భక్తులు దర్శించుకుంటున్నారని ఆలయ ట్రస్టు వెల్లడి**

**హైదరాబాద్ మార్చి13(జర్నలిస్ట్ వార్త):** అయోధ్య రాముడి దర్శనానికి వస్తున్న భక్తులకు శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర కీలక సూచనలు చేసింది. రోజూ లక్షకు పైగా భక్తులు రామయ్యను దర్శించుకుంటున్నారని వెల్లడించింది. భక్తుల సౌకర్యం కోసం, దర్శనం సులభంగా జరిగేందుకు పలు మార్పులు చేసినట్లు తెలిపింది. ఆలయంలో క్యూలోకి ప్రవేశించిన గంటలో బాల రాముడిని కనులారా దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించింది. దర్శనం, బాల రాముడి హారతి వేళల్లో చేసిన మార్పుల వివరాలను బుధవారం వెల్లడించింది.

దర్శన వేళలు: ఉదయం 6:30 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు..

మంగళ హారతి దర్శనం: భక్తులను తెల్లవారుజామున



4 గంటల నుంచి అనుమతిస్తారు.

శృంగార్ హారతి దర్శనం: ఉదయం 6: 15 గంటలకు భక్తులకు అనుమతి

శయన హారతి దర్శనం: ఈ హారతి దర్శనానికి ప్రత్యేకంగా ఎంట్రీ పాస్ ఉన్న భక్తులను రాత్రి 10 గంటలకు ఆలయంలోకి అనుమతిస్తారు.

మొబైల్ ఫోన్స్, చెప్పులు, పర్సులను ఆలయం వెలుపలే వదిలి వెళ్లాలి. గుడిలోకి పూలు, పూల దండలు, ప్రసాదం తదితరాలను అనుమతించరు.

**ఎంట్రీ పాస్ లు ఎలా తీసుకోవాలి..**

ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో ఎంట్రీ పాస్ లు తీసుకోవచ్చు. శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో.. రామ మందిరం ఆవరణలోనూ ఎంట్రీ పాస్ ను పొందవచ్చు. భక్తుల పేరు, వయసు, ఆధార్ కార్డ్, మొబైల్ నెంబర్, చిరునామా వివరాలు తెలియజేసి ఎంట్రీ పాస్ ను ఉచితంగా పొందవచ్చు. కాగా, అయోధ్య బాలక్ రామ్ మందిర్ లో స్పెషల్ దర్శనమంటూ ఏదీ లేదని, స్పెషల్ దర్శనం పేరుతో డబ్బులు వసూలు చేయబోమని ట్రస్ట్ స్పష్టం చేసింది. రామయ్య దర్శనానికి వచ్చే వృద్ధులు, దివ్యాంగుల కోసం ఆలయంలో వీల్ చెయిర్లు ఏర్పాటు చేశారు. ఆలయ ఆవరణలో వీటిని ఉపయోగించుకునే వీలు కల్పించారు. ఈ సేవకు ఎలాంటి ఫీజు వసూలు చేయట్లేదని, అయితే వీల్ చెయిర్ తో సాయంగా ఉండే వాలంటీర్ కు నామమాత్రంగా కొంత మొత్తం చెల్లించాలని టెంపుల్ ట్రస్ట్ పేర్కొంది.

# ఆధార్ ఉచిత అప్డేట్ గడువు మళ్లీ పొడిగింపు




**హైదరాబాద్ మార్చి13(జర్నలిస్ట్ వార్త):** ఆధార్ కార్డును ఉచితంగా అప్‌డేట్ చేసుకునే గడువును కేంద్ర ప్రభుత్వం మరో మూడు నెలలు పొడిగించింది. ప్రస్తుతం, చివరి తేదీగా ఉన్న మార్చి 14ను జూన్ 14 వరకు పెంచింది. దీంతో, ఆధార్ కార్డ్‌హోల్డర్లకు మరో 3 నెలల సమయం అందుబాటులోకి వచ్చింది. ఈ గడువులోగా ఆధార్ కార్డ్‌ను పూర్తి ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు. ఆధార్ కార్డ్ ఉచిత అప్‌డేషన్ లాస్ట్ డేట్‌ను పెంచిన విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ఉడాయ్ (యుడిఎఐ) వెల్లడించింది. ఈ ఉచిత సేవ కేవలం మైఆధార్ పోర్టల్‌లో మాత్రమే అందుబాటులో ఉంటుంది. తుది గడువు పెంపు వల్ల కోట్లాది మంది ఆధార్ కార్డ్‌హోల్డర్లు లబ్ధి పొందుతారు. ఆధార్ అనేది 12 అంకెల యూనిక్ ఐడీ నంబర్. దీనిలో కార్డ్ హోల్డర్ పేరు, జెండర్, పుట్టిన తేదీ, చిరునామా నుంచి వేలిముద్రలు (బయోమెట్రిక్), కనుపాపలు (ఐరిస్) వంటి సమాచారం మొత్తం ఉంటుంది. ఏ ఒక్క పౌరుడి వేలిముద్రల సమాచారం మరొకరితో సరిపోలదు కాబట్టి, ఆధార్ చాలా ముఖ్యమైన గుర్తింపు కార్డు.

దీనివల్ల ఏ వ్యక్తీ తప్పుడు గుర్తింపును సృష్టించలేడు. ఆధార్ వచ్చాక నకిలీ గుర్తింపుల సమస్య చాలా వరకు పరిష్కారమైంది. మీ దగ్గర ఉన్న ఆధార్ కార్డును ఉడాయ్ 10 సంవత్సరాల క్రితం జారీ చేసినట్లయితే, ఇప్పుడు దానిని నవీకరించుకోవాలి. మీ వ్యక్తిగత గుర్తింపు, చిరునామా రుజువును ఆధార్‌లో అప్‌డేట్ చేయాలి. ఒకవేళ, మొదట ఇచ్చిన వివరాల్లో ఎలాంటి మార్పు లేకపోతే మళ్లీ అవే వివరాలను సమర్పించాలి. దీనివల్ల, ప్రజలకు సంబంధించిన కొత్త, సరైన సమాచారం ఆధార్‌లో నిక్షిప్తమవుతుంది. దీంతో సేవల స్థాయి మరింత మెరుగుపడుతుంది. ముందుగా, https://myaadhaar.uidai.gov.in వెబ్‌సైట్‌కి వెళ్లాలి. మీ ఆధార్ నంబర్.. ఓటిపి సాయంతో లాగిన్ అవ్వాలి. లాగిన్ కాగానే మీ వ్యక్తిగత సమాచారం స్క్రీన్ మీద కనిపిస్తుంది. మీ ప్రొఫైల్‌లో, మీ గుర్తింపు, చిరునామాకు సంబంధించిన సమాచారం ఉంటుంది. మీ వివరాలు సరైనవి అయితే, వెరిఫై మీద క్లిక్ చేయండి. సమాచారం సరిగ్గా లేకుంటే, కొత్త గుర్తింపు కార్డును అప్‌లోడ్ చేసే ఆప్షన్ ఎంచుకోండి. ఆపై దాన్ని అప్‌లోడ్ చేయండి. అదేవిధంగా, సరైన పత్రాన్ని చిరునామా రుజువుగా ఎంచుకోవాలి. దానిని కూడా అప్‌లోడ్ చేయండి. ఈ విధంగా ఆన్‌లైన్‌లో మీ ఆధార్‌ను అప్‌డేట్ చేయవచ్చు. https://bhuvan.nrsc.gov.in/aadhaar కి వెళ్లాలి. ఇక్కడ, అన్ని ఆధార్ కేంద్రాల వివరాలు కనిపిస్తాయి. మీరు ఉన్న ప్రాంతాన్ని నమోదు చేసిన తర్వాత, మీకు సమీపంలోని ఆధార్ కేంద్రం గురించిన సమాచారం కనిపిస్తుంది. మీ ప్రాంతం పిన్ కోడ్ ద్వారా మీకు దగ్గరలో ఎక్కడ ఆధార్ కేంద్రం ఉందో తెలుస్తుంది. మీరు ఆ ఆధార్ కేంద్రం దగ్గరకు వెళ్లి, మీ ఆధార్ వివరాలను అప్‌డేట్ చేయవచ్చు.

# హైదరాబాద్‌లో బీఆర్ఎస్ మహిళా కార్పొరేటర్ దేదీప్యారావుపై మహిళ ఆకస్మిక దాడి





**హైదరాబాద్ మార్చి13(జర్నలిస్ట్ వార్త):** హైదరాబాద్‌లోని వెంగళరావునగర్‌లో బీఆర్ఎస్ మహిళా కార్పొరేటర్ దేదీప్యారావు, ఆమె భర్తపై గతరాత్రి కొందరు గుర్తు తెలియని మహిళలు దాడిచేశారు. కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్ ఇంటి బయట ఉన్న ఫ్లెక్సీలను తొలగించాలని డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్)ను ఆమె ఆదేశించడమే ఈ గొడవకు కారణంగా తెలుస్తోంది.

కాంగ్రెస్ నేత మద్దతుదారులైన మహిళలు వెంగళరావునగర్ చేరుకుని ఆమెతో వాగ్వివాదానికి దిగారు. అప్రమత్తమైన దేదీప్యారావు మద్దతుదారులు అక్కడకు చేరుకోవడంతో గొడవ మరింత ముదిరి ఇరు వర్గాలు భౌతికదాడికి దిగాయి. ఈ గొడవతో కారు నుంచి కిందకు దిగిన కార్పొరేటర్‌పైనా మహిళలు దాడి చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పేటీఎం ఫాస్టాగ్ వినియోగదారులకు ఎన్‌హెచ్ఏఐ కీలక సూచన

**మార్చి 15లోగా కొత్త ఫాస్టాగ్‌లను కొనుగోలు చేసుకోవాలని వెల్లడి**

**గడువు తేదీ తర్వాత పేటీఎం ఫాస్టాగ్‌లపై టాప్-అప్ లేదా రీఛార్జ్ సాధ్యపడదని వివరణ**

**సందేహాలు ఉంటే హెచ్ఎంసీఎల్ వెబ్‌సైట్‌లో వివరాలు చూసుకోవచ్చని సూచన**

హైదరాబాద్ మార్చి13(జర్నలిస్ట్ వార్త): పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఖాతాలతో అనుసంధానించిన ఫాస్టాగ్‌లను ఉపయోగిస్తున్నవారికి ఎన్‌హెచ్ఏఐ (నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా) కీలక సూచన చేసింది. మార్చి 15 లోగా కొత్త ఫాస్టాగ్‌లను కొనుగోలు చేయాలని బుధవారం కోరింది. ఆర్బీఐ కఠిన ఆంక్షల నేపథ్యంలో మార్చి 15 తర్వాత పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఖాతాలతో లింక్ అయి ఉన్న ఫాస్టాగ్‌లపై టాప్-అప్ లేదా రీఛార్జులు సాధ్యపడవని స్పష్టం చేసింది. జాతీయ రహదారులపై ప్రయాణ సమయంలో




జరిమానాలు, రెట్టింపు ఛార్జీల నుంచి తప్పించుకునేందుకు నూతన ఫాస్టాగ్‌లు కొనుగోలు చేయడం ఉత్తమమని రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

పేటీఎం ఫాస్టాగ్‌లకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత బ్యాంకులను వినియోగదారులు సంప్రదించవచ్చునని సూచించింది. హెచ్ఎంసీఎల్ (ఇండియన్ హైవే మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్) అధికారిక వెబ్‌సైట్‌లో కూడా సమాచారాన్ని తెలుసుకోవచ్చునని పేర్కొంది.

కాగా పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్బీఐ విధించిన ఆంక్షల ప్రకారం మార్చి 15 తర్వాత ఫాస్టాగ్‌లను రీఛార్జ్ చేసుకునే అవకాశం లేకపోయినప్పటికీ అప్పటికే ఖాతాలో ఉన్న బ్యాలెన్స్‌ను ఫాస్టాగ్ చెల్లింపుల కోసం ఉపయోగించవచ్చు.



# అఖిల్ సడన్ ప్లాన్.. గెట్ రెడీ!

అక్కినేని యువ హీరో అఖిల్ కెరియర్ ఆశించిన స్థాయిలో సక్సెస్ ఫుల్ గా నడవడం లేదు. ఇప్పటి వరకు ఐదు సినిమాలు చేస్తే వాటిలో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్ లర్ సినిమా మాత్రమే ప్రేక్షకులని మెప్పించింది. అది కూడా ఓ మోస్తరుగా హిట్ టాక్ తెచ్చుకుంది. అయితే అఖిల్ మంచి యాక్షన్ హీరో మెటీరియల్ అని టాలీవుడ్ లో వినిపించే మాట. అందుకే ఈ కుర్ర హీరోకి సక్సెస్ లు తక్కువ ఉన్న బడా నిర్మాతలు భారీ బడ్జెట్ తో సినిమాలు చేయడానికి ముందుకొస్తూ ఉంటారు. గత ఏడాది అఖిల్ ఏజెంట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకి వచ్చి డిజాస్టర్ ని తన ఖాతాలో వేసుకున్నాడు. సురేందర్ రెడ్డి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా నిర్మాత అనిల్ సుంకరకి భారీగా నష్టం తీసుకొచ్చింది. దర్శకుడిగా సురేందర్ రెడ్డి ఇమేజ్ ని కూడా మూవీ డ్యామేజ్ చేసింది. అయితే నటుడిగా అఖిల్ కష్టం సినిమాలో ప్రతి ఫ్రేమ్ లో కనిపించడంతో ప్రేక్షకులు అతన్ని యాక్సప్ట్ చేశారు. ఏజెంట్ డిజాస్టర్ ఎఫెక్ట్ నుంచి కోలుకొని మళ్ళీ కొత్త కథని లైన్ లో పెట్టడానికి అఖిల్ చాలా సమయం తీసుకున్నాడు. గత ఏడాది నుంచి యూవీ క్రియేషన్స్ అఖిల్ హీరోగా ఏకంగా వంద కోట్ల బడ్జెట్ తో మూవీ చేయబోతోంది అంటూ ప్రచారం నడుస్తోంది. సాహెూ, రాధేశ్యామ్ సినిమాలకి రైటింగ్, డైరెక్షన్ టీంలో వర్క్ చేసిన అనిల్ కుమార్ ని దర్శకుడిగా పరిచయం చేస్తూ ఈ మూవీ చేయాలని ప్లానింగ్ లో ఉన్నారు. ఇప్పటికే అఖిల్ కి డైరెక్టర్ కథ చెప్పి ఒకే చేయించుకున్నాడంట. ఈ సినిమాకి సంబందించిన అప్డేట్ వారం రోజుల్లో వచ్చే అవకాశం ఉందంట. యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్ తో చేయబోయే ఈ మూవీ ఫుల్ యాక్షన్ మిస్టరీ, ఫాంటసీ థ్రిల్లర్ జోనర్ లో ఉండొచ్చనే ప్రచారం నడుస్తోంది. అఖిల్ తో సినిమా చేయబోయే అనిల్ కుమార్ యువీ క్రియేషన్స్ లో రూపొందిన కొన్ని సినిమాలకు తన ఐడియాలు అందించి మంచి గుర్తింపు అందుకున్నాడు. దీంతో సినిమాని కూడా అద్భుతంగా ఆవిష్కరిస్తాడని బలంగా నమ్ముతున్నారు. ఈ సినిమాపై ఫస్ట్ అప్డేట్ తో చిత్ర యూనిట్ ఎలాంటి హైప్ పెంచుతుంది అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇక అఖిల్ తో సినిమా చేయడానికి ఇటీవల సక్సెస్ అందుకున్న కొంతమంది యువ దర్శకులు కూడా సిద్ధంగా ఉన్నట్లు టాక్ వచ్చింది. ముఖ్యంగా దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెలా పేరు కూడా గట్టిగానే వినిపించింది. అలాగే వక్కంతం వంశీ కేవలం కథను అంధించే ప్రయత్నంలో ఉన్నట్లు ఇండస్ట్రీలో మరొక టాక్ వచ్చింది. మరి అఖిల్ ప్లానింగ్ ఎలా ఉంటుందో చూడాలి.

# కొత్త తరం కమెడియన్స్ కమ్ హీరోస్ ఫ్యూచర్ ఏంటి?



కమెడియన్స్ హీరోలు అవ్వడం టాలీవుడ్ లో కొత్తేం కాదు. ఇప్పటికే ఎంతో మంది కమెడియన్స్ హీరోలుగా నటించారు. వారిలో కొందరు హిట్ అవ్వగా మరి కొందరు ఒక్కటి రెండు సినిమాలతోనే కనుమరుగయ్యారు. అప్పట్లో రాజబాబు మొదలుకుని తాజాగా వైవా హర్ష వరకు ఎంతో మంది తెలుగు కమెడియన్స్ హీరోలుగా చేసి వారి అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. అలీ, రాజేంద్రప్రసాద్ మరి కొందరు హీరోలుగా కమెడియన్ కమ్ హీరో అనిపించుకున్నారు. అయితే కొత్త తరంకు చెందిన కమెడియన్స్ లో చాలా తక్కువ మంది మాత్రమే హీరోలుగా హిట్ అవుతున్నారు. సునీల్ హీరోగా చేసి కొన్నాళ్లకే కమెడియన్ గా రీ ఎంట్రీ ఇవ్వాల్సి వచ్చింది. ఈ మధ్య కాలంలో పలువురు కమెడియన్స్ హీరోలుగా మారి తమ అదృష్టంను పరీక్షించుకున్నారు. అందులో మొదటగా చెప్పుకోవాల్సింది సుడిగాలి సుధీర్. జబర్దస్త్ ద్వారా ఈయన పరిచయం అయ్యి, బుల్లి తెర స్టార్ అనిపించుకుని వెండి తెరపై ఎంట్రీ ఇచ్చాడు. ఇప్పటి వరకు కమర్షియల్ గా సుడిగాలి సుధీర్ హిట్ అందుకోలేదు. ప్రియదర్శి కూడా కమెడియన్ గా మంచి పేరు దక్కించుకున్నాడు. హీరోగా బలగంతో పాటు మరో రెండు మూడు సినిమాలు చేశాడు. బలగం మినహా ప్రియదర్శికి భారీ విజయాలు దక్కలేదు. ప్రస్తుతం రెండు మూడు సినిమాల్లో హీరోగా నటిస్తున్నట్టు సమాచారం అందుతోంది. వాటి ఫలితాలు ఎలా ఉంటాయో చూడాలి. యూట్యూబ్ నుంచి సినిమాల్లోకి కమెడియన్ గా ఎంట్రీ ఇచ్చిన వైవా హర్ష హీరోగా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సుందరం మాస్టర్ సినిమాతో హీరోగా పరిచయం అయిన హర్ష కి కాలం కలిసి రాలేదు. ఆ సినిమా కి పాజిటివ్ టాక్ దక్కలేదు. అభినవ్ గోమఠం కూడా కమెడియన్ గా చాలా ఫేమస్. ఆయన ఈ మధ్య మెయిన్ లీడ్ సినిమాలు చేస్తున్నాడు. అయితే ఇప్పటి వరకు కమెడియన్ గా వచ్చినంత ఫేమ్ మాత్రం హీరోగా రాలేదని చెప్పాలి. ఇంకా పలు సినిమాల్లో ఈయన నటిస్తూనే ఉన్నాడు. వెన్నెల కిషోర్, సత్యం రాజేష్ ఇలా చాలా మంది కూడా కమెడియన్ గా చేస్తూ హీరోగా ప్రయత్నిస్తున్నారు. ఒక వేళ హీరోగా సక్సెస్ అవ్వకుంటే అంతా కూడా కమెడియన్ గా కంటిన్యూ అవుతున్నారు. హీరోగానే చేయాలని వీరు పట్టుదలతో ఉంటే మాత్రం కష్టం అని గతంలో కమెడియన్స్ ఎదుర్కొన్న పలు అనుభవాలు చెప్పకనే చెబుతున్నాయి.

# ఆ వార్తలను మాత్రం నమ్మకండి.. ఆ విషయాన్ని మేమే చెబుతాం : మంచు మనోజ్



సినీ హీరో మంచు మనోజ్ భార్య భూమా మౌనిక ప్రస్తుతం గర్భవతి, త్వరలోనే ఆమె తల్లి కాబోతున్నారు. మౌనిక బేబీ బంప్ తో ఉన్న ఫొటోలు కూడా వైరల్ అయ్యాయి. ఆ సందర్భంగా మంచు మనోజ్ తన అభిమానులను ఉద్దేశించి సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. 'అభిమానులకు, శ్రేయోభిలాషులకు నమస్కారం. మీ ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు. ఇంతటి గొప్ప కుటుంబం మాకు అండగా ఉన్నందుకు చాలా సంతోషిస్తున్నాం.

నా భార్య ప్రస్తుతం ఏడో నెల గర్భవతి. భగవంతుడి దీవెనలతో ఇప్పటి వరకు ఎంతో ఆరోగ్యంగా ఉంది. మా జీవితాల్లోకి రాబోతున్న బిడ్డల పట్ల ఆశతో ఎదురు చూస్తున్నాం. అయితే ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పదలుచుకున్నా. కవల పిల్లల విషయంలో బయట వస్తున్న వార్తలలో నిజం లేదు. మా ప్రమేయం లేకుండా బయట వస్తున్న వార్తలను పట్టించుకోవద్దు. ఎల్లప్పుడు మీరు మాపై చూపించే ఆదరాభిమానాలే మాకు శ్రీరామ రక్ష' అని ట్వీట్ చేశారు.

మనోజ్ భార్య మౌనిక కవల పిల్లలకు జన్మనిచ్చారంటూ ఇటీవల పలు యూట్యూబ్ ఛానళ్లలో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే మనోజ్ క్లారిటీ ఇచ్చారు. తన భార్య ఏడో నెల గర్భవతి అని, డెలివరీ అయిన తర్వాత తామే ఆ విషయాన్ని ప్రకటిస్తామని చెప్పారు.

# పుష్ప వచ్చాడు.. తమ్ముడు వెళ్లాడు!




హీరో నితిన్ కి ఎక్స్ట్రా ఆర్డినరీ సినిమాతో కూడా నిరాశే మిగిలింది. సక్సెస్ కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్న నితిన్ చాలా నమ్మకం పెట్టుకుని ప్రస్తుతం చేస్తున్న సినిమా 'తమ్ముడు'. టైటిల్ ప్రకటించినప్పటి నుంచి కూడా పాజిటివ్ వైబ్స్ ఉన్నాయంటూ చిత్ర యూనిట్ సభ్యులు చెబుతూ వస్తున్నారు. పవన్ కళ్యాణ్ హిట్ చిత్రాల్లో ఒకటి తమ్ముడు. ఇప్పుడు అదే టైటిల్ తో పవన్ కి వీరాభిమాని అంటూ చెప్పుకునే నితిన్ సినిమా చేస్తుండటంతో అందరి దృష్టి ఈ సినిమా పై ఉంది. వేణు శ్రీరామ్ దర్శకత్వంలో దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తున్న విషయం తెల్సిందే. గత కొన్ని రోజులుగా నితిన్ 'తమ్ముడు' చాలా సైలెంట్ గా ఉన్నాడు. ఎట్టకేలకు సినిమాకు సంబంధించిన వార్త ఒకటి మీడియా వర్గాలకు చేరింది. రేపటి నుంచి వైజాగ్ లో కొత్త షెడ్యూల్ ను ప్రారంభించేందుకు ఇప్పటికే చిత్ర యూనిట్ సభ్యులు అంతా అక్కడికి చేరుకున్నారు. వైజాగ్ షెడ్యూల్ ను దాదాపుగా రెండు వారాల పాటు ప్లాన్ చేసినట్లుగా సమాచారం అందుతోంది. కీలక టాకీ పార్ట్ తో పాటు ఒక యాక్షన్ సన్నివేశాన్ని కూడా అక్కడ చిత్రీకరించే అవకాశాలు ఉన్నాయి అంటూ సమాచారం అందుతోంది. పుష్ప 2 యూనిట్ సభ్యులు వైజాగ్ షెడ్యూల్ క్యాన్సిల్ చేసుకుని వచ్చిన తదుపరి రోజే 'తమ్ముడు' అక్కడిక వెళ్లడం కాకతాళీయం.

# 'పరదా' తో రాబోతున్న అనుపమ పరమేశ్వరన్.



మలయాళ హిట్ మూవీ ప్రేమమ్ లో నటించడం ద్వారా పాన్ ఇండియా రేంజ్ గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్.
మలయాళ హిట్ మూవీ ప్రేమమ్ లో నటించడం ద్వారా పాన్ ఇండియా రేంజ్ గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్. ఈ అమ్మడు తెలుగులో అదే సినిమా రీమేక్ తో ఎంట్రీ ఇచ్చింది. అందంతో పాటు అభినయం తో తెలుగు ప్రేక్షకులను వస్తుంది. ప్రస్తుతం తెలుగు తో పాటు ఇతర భాషల సినిమాల్లో కూడా ఈ అమ్మడు నటిస్తుంది. ఇటీవలే తమిళ స్టార్ హీరో విక్రమ్ తనయుడు ధృవ్ కి జోడీగా నటించేందుకు సైన్ చేసింది. తెలుగు లో సిద్దు జొన్నలగడ్డ తో కలిసి టిల్లు స్క్వేర్ సినిమాలో నటించింది. ఆ సినిమా త్వరలో విడుదల అవ్వబోతుంది. %ూశ్రీంశీ =ఘు౹% - కొత్త తరం కమెడియన్స్ కమ్ హీరోస్ ఫ్యూచర్ ఏంటి? గత ఏడాది జూన్ లో 'సినిమా బండి' దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వంలో ఒక సినిమాకు అనుపమ పరమేశ్వరన్ కమిట్ అయ్యింది. ఆ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. తాజాగా చిత్ర యూనిట్ సభ్యులు సినిమాకు 'పరదా' అనే విభిన్నమైన టైటిల్ ను ఖరారు చేసినట్లు సమాచారం అందుతోంది. విజయ్ డొంకాడ నిర్మాణంలో రూపొందుతున్న ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్ తో పాటు సంగీత, దర్శన రాజేంద్రన్, రాగ్ మయూర్ ఇంకా పలువురు యంగ్ స్టార్స్ కనిపించబోతున్నారు. విభిన్నమైన కాన్సెప్ట్ తో రాబోతున్న 'పరదా' సినిమాలో అనుపమ ను కొత్తగా చూస్తారని ఆమె సన్నిహితులు అంటున్నారు.